# ప్రమీల Pramila Lyrics in Telugu

నడిమిట్ల ఎండా జాము నన్ను నడుసుమనుడేలా
పదిలంగా ఉంటే చాలు మరి సూసి మురుసుడేలా

చీరకొంగు కట్టుకుంటే చాలు ప్రమీలో
మరి నిండు అమాసనాడు వస్తా ప్రమీలో
నల్లకోడి నాజరు దియ్య

చీరకొంగు కట్టుకుంటే చాలు ప్రమీలో
మరి నిండు అమాసనాడు వస్తా ప్రమీలో
నల్లకోడి నాజరు దియ్య

నల్లకోడి తెచ్చుడేమి నాజరు తీసుడేమి
నా వాళ్ళకాదు ఏమి నన్ను వదులుకుంటే ఏమి

అడుక్కుంటే అర్రే అడుక్కుంటే
అరే అరే అడుక్కుంటే అద్దసేరు సారా ప్రమీలో
మరి కాదనుకుని కిందపొయ్య కాదు ప్రమీలో
నా మనసు మీద మన్నుపొయ్య

అడుక్కుంటే అద్దసేరు సారా ప్రమీలో
మరి కాదనుకుని కిందపొయ్య కాదు ప్రమీలో
నా మనసు మీద మన్నుపొయ్య

BHARAT lyrics

తాటాకు ఉత్తరాలు కునకిచ్చి పంపుడేలా
నా చేతికొస్తే చాలు మరి సిందులేసుడేలా
సుక్క బొట్టు పెట్టుకుంటే చాలు ప్రమీలో
నా మనసులోన రగిలే మాట రాసే ప్రమీలో
నీ హృదయన్ని గలిపే పాట

సుక్క బొట్టు పెట్టుకుంటే చాలు ప్రమీలో
నా మనసులోన రగిలే మాట రాసే ప్రమీలో
నీ హృదయన్ని గలిపే పాట

హృదయాలు కలుపుడేమి పాటలు రాసుడేమి
నా వాళ్ళకాదు ఏమి నన్ను వదులుకుంటే ఏమి

కోరుకున్న అర్రే కోరుకున్న
అరే అరే కోరుకున్న పిల్ల కోసము నాయి ప్రమీలో
మరి కోసుకున్న చేతులెన్నో చూడు ప్రమీలో
నీ కోసం పడ్డ బాధలెన్నో

కోరుకున్న పిల్ల కోసము నాయి ప్రమీలో
మరి కోసుకున్న చేతులెన్నో చూడు ప్రమీలో
నీ కోసం పడ్డ బాధలెన్నో

ప్రేమగల్ల ఊరు మరి మాది మల్లాపూరు
ఉన్నది మాకు పేరు మాఅయ్యా బడా సేరు
కాళ్ళపట్టిలెట్టుకుంటే చాలు ప్రమీలో
మీ నాన్న వడే సంబురాన వస్తా ప్రమీలో
మన మనువు మాట ముచ్చటాడ

కాళ్ళపట్టిలెట్టుకుంటే చాలు ప్రమీలో
మీ నాన్న వడే సంబురాన వస్తా ప్రమీలో
మన మనువు మాట ముచ్చటాడ

ముచ్చటలాడుడుడేమి నిప్పాలు వాడుడేమి
నా వాళ్ళకాదు ఏమి తాళికట్టుకుంటే ఏమి

ఒక్కమాట అర్రే ఒక్కమాట
అరే అరే ఒక్కమాట చాలు పిల్ల సిన్ని ప్రమీలో
నీతో కలిసి ఉంటా కడవరకు వీడ ప్రమీలో
మరి మన కథ ముగిసేవరకు

ఒక్కమాట చాలు పిల్ల సిన్ని ప్రమీలో
నీతో కలిసి ఉంటా కడవరకు వీడ ప్రమీలో
భారత్లిరిక్స్.కోమ్
మరి మన కథ ముగిసేవరకు.

---

*More Lyrics from [Trishul Veena](#)*

BHARAT lyrics